# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ),

కమిషనర్ కార్యాలయము, 5వ ఫ్లోర్,
రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం,
అమరావతి- 522237.

**ప్రచురణార్థము**
**తేదీ:** 19.03.2026

**"ది ఎకనామిక్స్ టైమ్స్ GOVTECH అవార్డు-2026" స్వీకరించిన APCRDA కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్. గారు**

ప్రజారాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా అమలు చేస్తున్న డిజిటల్ ప్రణాళికా విధానానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (APCRDA) రూపొందించిన “అమరావతి ఇంటిగ్రేటెడ్ డిజిటల్ అర్బన్ ప్లానింగ్ అండ్ గవర్నెన్స్ ప్లాట్‌ఫామ్”కు ఎకనామిక్ టైమ్స్ గోవ్‌టెక్ అవార్డ్స్- 2026లో గోల్డ్ అవార్డు లభించింది. ఈ మేరకు ఎకనామిక్ టైమ్స్ సంస్థ APCRDA కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్. గారికి న్యూఢిల్లీలో నేడు గురువారం అవార్డు అందజేసింది.

అమరావతి డిజిటల్ ట్విన్, ఐసీటీ ప్లాట్‌ఫామ్‌లు అలాగే అమరావతి మాస్టర్ ప్లాన్ ఆధారంగా రూపొందించిన ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్ స్మార్ట్ సిటీస్ & అర్బన్ టెక్ లీడర్‌షిప్ విభాగంలో గోల్డ్ అవార్డుకు ఎంపికైంది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో అమలు చేస్తున్న ఉత్తమ సాంకేతిక ప్రాజెక్టులను గుర్తించి ఈ అవార్డులను ఎకనామిక్ టైమ్స్ ప్రధానం చేసింది. ప్రముఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారులతో కూడిన జ్యూరీ ఈ అవార్డు గ్రహీతలను ఎంపిక చేసింది.

అమరావతి నగర అభివృద్ధిలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సమగ్ర పట్టణ ప్రణాళికను అమలు చేస్తున్న APCRDA సంస్థకు ఈ అవార్డు లభించడంతో ప్రజారాజధాని అమరావతి ఖ్యాతి మరింత పెరిగింది. అలాగే తెలుగు వారి నూతన సంవత్సరాది ఉగాది రోజున ప్రజారాజధాని అమరావతిలో అనుసరిస్తున్న అత్యుత్తమ సాంకేతిక విధానానికి పురస్కారం రావడం తెలుగువారందరికీ గర్వకారణం.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సిఆర్డిఏ.**

**Andhra Pradesh Capital Region Development Authority (APCRDA)**

Office of the Commissioner,
5th Floor, Rayapudi Post, Thullur Mandal,
Amaravati – 522237

**Press Release**
**Date:** 19.03.2026

**APCRDA Wins Gold at The Economic Times GovTech Awards 2026; APCRDA Commissioner receives Honour**

APCRDA's digital urban planning initiatives for the People's Capital, Amaravati, have received national recognition. The "Amaravati Integrated Digital Urban Planning and Governance Platform" has been conferred the Gold Award at The Economic Times GovTech Awards 2026.

The award was presented to APCRDA Commissioner Sri K. Kannababu, IAS, on thursday in New Delhi.

Developed in alignment with the Amaravati Master Plan and powered by advanced technologies such as Digital Twin and ICT systems, the platform has been recognised under the "Smart Cities & Urban Tech Leadership" category. The awards recognise outstanding technology-driven initiatives implemented across the government sector nationwide and are adjudicated by a distinguished jury comprising eminent experts and former senior officials.

This recognition further strengthens Amaravati's position as a forward-looking, technology-driven capital city. Receiving this honour on the occasion of Ugadi adds to the pride of the Telugu people and underscores APCRDA's commitment to delivering efficient, transparent, and future-ready urban governance.

**Commissioner's Office,**
**APCRDA.**

ఈనాడు
epaper.eenadu.net

# వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి.. అమరావతి ఐకానిక్ భవనాల సాకారం

- సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు వెల్లడి
- దిల్లీలో ఎకనమిక్ టైమ్స్ పురస్కారం స్వీకారం

ఈనాడు, దిల్లీ: నార్మన్ ఫోస్టర్ డిజైన్లను అనుసరించి రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న ఐకానిక్ భవనాలైన సెక్రెటేరియట్ టవర్స్, హైకోర్టు, అసెంబ్లీ నిర్మాణం 2027 డిసెంబర్ నాటి కల్లా పూర్తవుతాయని సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు వెల్లడించారు. 2028 మార్చి కల్లా వాటి నుంచి కార్యకలాపాలు ప్రారంభించేలా వసతులు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గురువారం దిల్లీలో ప్రముఖ ఆంగ్ల దినపత్రిక ఎకనమిక్ టైమ్స్ ఆధ్వర్యంలో జరిగిన గౌవ్‌టెక్-2026 అవార్డ్స్ కార్యక్రమంలో 'డిజిటల్ టెక్నాలజీ ఇనీషియేటివ్స్' విభాగంలో నూతన రాజధాని అమరావతికి ప్రకటించిన బంగారు పురస్కారాన్ని గోవా మంత్రి మౌవిన్ గోడిన్హో నుంచి కన్నబాబు అందుకున్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలో ఏ నగరానికీ లేనట్లుగా అమరావతిలో ప్రాజెక్టుల పర్యవేక్షణకు రూపొందించిన డిజిటల్ ట్విన్‌ను పరిశీలించి జ్యూరీ ఈ అవార్డు ప్రకటించిందని కన్నబాబు చెప్పారు. రాజధానిలో భారీ ప్రాజెక్టులన్నింటినీ సకాలంలో, నాణ్యంగా నిర్మించడానికి ఆధునిక సాంకేతికత ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్, కాంట్రాక్టర్ మేనేజ్‌మెంట్, బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్, డ్రోన్ మాడ్యూల్స్ అభివృద్ధి చేశామని చెప్పారు. వీటిద్వారా ప్రతి ప్రాజెక్టుకు సంబంధించి నిర్మాణంలోని అడ్డంకులు, అధిగమించే మార్గాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు.




గోవా మంత్రి మౌవిన్ గోడిన్హో నుంచి పురస్కారం అందుకుంటున్న సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు. చిత్రంలో కార్యక్రమ నిర్వాహకులు

**టెండర్లకే సమయం పట్టింది:** '2014-19 మధ్యలో చేపట్టిన ప్రాజెక్టుల పనులను కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక పాత ధరలతో కొనసాగించేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. దీంతో ఆ టెండర్లను న్యాయపరమైన చిక్కులు రాకుండా రద్దుచేశాం. మళ్లీ కొత్తగా టెండర్లు పిలిచి, ఖరారు చేసేందుకు ఏడాదిన్నర సమయం పట్టింది. ఈలోగా భారీ వర్షాలతో ఐదు నెలల కాలం కరిగిపోయింది. గత నవంబర్ నుంచే పనులు ఊపందుకున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, న్యాయమూర్తుల క్వార్టర్లన్నీ ఏప్రిల్ నెలాఖరుకు పూర్తవుతాయి. రైతులకు ఇవ్వాల్సిన రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధి, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వరద నివారణ పనులు ఏడాదిన్నరలో పూర్తవుతాయి. ఐకానిక్ భవనాలు 2027 డిసెంబర్ కల్లా సాకారమవుతాయి' అని కన్నబాబు వివరించారు.

Date : 20/03/2026 EditionName : ANDHRA PRADESH PageNo :